# ఏనాడైనా....పసివాడే !



నీలంరాజు లక్ష్మీప్రసాద్

**ఏనాడైనా పసివాడే!**

*By*

నీలంరాజు లక్ష్మీప్రసాద్

**© Author**

మొదటి ముద్రణ : 2020

కాపీ రైటు కలదు

**వెల : రూ. 150/-**

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :

**(నవోదయ బుక్ హౌస్)**

ఆర్యసమాజ్ మందిర్ ఎదురు వీధి,

కాచిగూడ, హైదరాబాద్-27.

ఫోను : 24652387

రచయిత అడ్రసు :

**నీలంరాజు లక్ష్మీప్రసాద్**

91/3 ఆర్.టి., విజయనగర్ కాలనీ,

హైదరాబాద్-500 057.

ఫోన్ : 23346115

డిటిపి : ప్రసాద్

ముద్రణ :

**అనుపమ ప్రింటర్స్**

గ్రీన్‌వ్యూ, 126, శాంతినగర్, హైదరాబాద్-28.

ఫోన్ : 23391364, 23304194

Email: anupamaprinters@yahoo.co.in

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఏనాడైనా పసివాడే! | 7 |
| 2. | ‘ఈ ఉన్నదే, అది’ | 10 |
| 3. | ఆహారమే సర్వస్వమా? | 17 |
| 4. | నింగీ నేల ఒకటైన వేళ | 20 |
| 5. | ఏకాంత దర్శనం, ఎల్లరితో ఐక్యం | 24 |
| 6. | ఈ ఒంటరితనం ఇలా తీరేది కాదు | 31 |
| 7. | దేవుడున్నాడనే రుజువేది? | 35 |
| 8. | మనుషులెందరో మతాలన్ని ఉండాలి | 42 |
| 9. | వెలుగులు విరజిమ్మిన కొవ్వొత్తి – ఎడ్గర్ కేయిన్ | 46 |
| 10. | అలెన్‌వాట్స్ ఆత్మదర్శనం | 54 |
| 11. | చీమలో, బ్రహ్మలో | 57 |
| 12. | పరలోకవాసులు | 61 |
| 13. | భూమిపై నేర్చుకొని, రా | 71 |
| 14. | వింత చట్టాల జాబితా | 83 |
| 15. | ‘పొగతాగుట హానికరం, ప్రాణాంతకం’ | 86 |
| 16. | ‘భూతల స్వర్గం’ | 91 |
| 17. | సత్యమేవ జయతే | 95 |
| 18. | గ్రంథం తెచ్చిన గొడవ | 97 |
| 19. | “ఏడమ్ టీజింగ్” | 100 |
| 20. | రాజ వేదాంతులు | 103 |
| 21. | అరచేతిలో ఆయుధం | 106 |
| 22. | అజ్ఞాత రచయితలు | 109 |

| | | |
|---|---|---|
| 23. | పేరు ఒకటైతే... | 111 |
| 24. | ఆత్మస్తుతి : పరనింద | 114 |
| 25. | కొలతలకు అందనిది | 116 |
| 26. | దేహంతో స్నేహం | 119 |
| 27. | ఆ కనిపించే గుణం నీదే | 122 |
| 28. | డ్రెస్ నిబంధనలు | 124 |
| 29. | అడగదలచుకున్న ప్రశ్న | 127 |
| 30. | ఈ ఆచారాలు ఎప్పటివి? | 130 |
| 31. | నిద్ర – మెలకువ | 133 |
| 32. | ఆత్మవిద్య : అద్భుత విద్యలు | 136 |
| 33. | అంతర్ జీవితం | 139 |
| 34. | పేరు కోరని పెద్దలు | 141 |
| 35. | మౌఢ్యంలో క్రౌర్యం | 143 |
| 36. | నరకానుభవం | 146 |
| 37. | విశ్వరూప దర్శనం | 149 |
| 38. | రచయిత నిజాయితీ | 151 |
| 39. | మనిషి కనే కలలు | 154 |
| 40. | సహజ జీవితం | 156 |
| 41. | పైకి రావడానికి చిట్కాలు | 159 |

# 'ఈ ఉన్నదే, అది'



శ్రీ బలరామరెడ్డి

ఇరవై రెండేళ్ళ యవ్వనంలో వున్న శ్రీ బలరామరెడ్డి 1933లో, ఊరకే ఒకసారి చూచిపోదామని, రమణాశ్రమానికి వచ్చాడు. ఆ రోజు సాయంత్రానికే, తానుంటున్న పాండిచ్చేరి ఆశ్రమానికి తిరిగి వెళ్ళాలని నిశ్చయించుకున్న ఆ యువకుడు, రమణ ఆశ్రమంలోని బ్రేక్‌ఫాస్ట్ వేళ భగవాన్ పక్కనే కూర్చోవడం జరిగింది. 'ఊం, కానీ' అన్నట్లు బలరామ్ వైపు తిరిగి భగవాన్ తల ఊపేసరికి, తన వొళ్ళంతా పులకరించింది అంటాడు ఆయన. తానెక్కడికి రావాలో అక్కడికే వచ్చినట్లు అనిపించింది అని వ్రాస్తాడు. సంస్కృత ఇంగ్లీష్ భాషల్లో పాత కావ్యాలను ఆధునిక సాహిత్యాన్ని అధ్యయనం చేసినవాడు శ్రీ బలరామరెడ్డి. అప్పటికే, చాలా గొప్ప అధ్యాత్మికులను కలిసి వారి బోధను గ్రహించినవాడు.

సాయంత్రానికి వెళ్ళ నిశ్చయించుకొని వచ్చిన బలరామ్‌ను, రమణుడు 'నువ్వెక్కడి వాడివి?' అని అడిగాడు. 'కుట ఆయాతః?' అనే శంకరుడి ప్రశ్నలాగా వినిపించింది, బలరామ్‌కు. మరి అంత సాహిత్య ఔపోసన పట్టిన వాడి స్ఫురణ అలానే ఉంటుంది! ఆ ప్రశ్న తన పుట్టుపూర్వోత్తరాలలోకి చొచ్చుకుపోయినట్లనిపించింది.

ఆ ప్రథమ దర్శనం తర్వాత, మరింత దీర్ఘకాలం ఉందామనుకుంటూ, రమణాశ్రమానికి తరచూ వస్తూండేవాడు బలరామ్. కానీ అతడప్పటికే ఇద్దరు మహా గురువుల వద్ద ఉంటూ వచ్చినవాడు. 'గురువును మార్చవచ్చా?' అనే అనుమానం కలుగుతుండేది. ఆ మాటే ఒకమారు రమణుణ్ణి అడిగాడు. కానీ రమణుడు మారుపలక్కుండా

ఊరక మందహాసం చేసి వూరుకున్నాడు. 'ఇక్కడైతేనేమి? అక్కడైతేనేమి? ఎక్కడుంటేనేమి?' అన్నట్లు తోచింది బలరామ్‌కు.

అరబిందాశ్రమ ఆలోచనా సరళిచే ప్రభావితుడైన శ్రీ బలరామ్ 'ఇక్కడ మీరు సమస్తమైన జ్ఞానాన్ని సమన్వయపరచే మహా ప్రయత్నానికి పూనుకోలేదు కాబట్టి, ఇచ్చట లభించే ఆత్మ సాక్షాత్కారం పాక్షికంగానే వుండగలదు కానీ, అది సంపూర్ణ సాక్షాత్కారం కాజాలదనే మాట నిజమేనంటారా?' అని అడిగాడు శ్రీ రమణుల వారిని.

'ఆత్మ సాక్షాత్కారమనేది ఎన్నటికీ పాక్షికం కాదు. అది సంభవించినప్పుడు సంపూర్ణంగా సాక్షాత్కరిస్తుంది' అని కచ్చితంగా సమాధానమిచ్చాడు రమణుడు. అదిరిపడ్డాడు బలరామరెడ్డి. కంటి మీది పొరలు ఊడి పడిపోయినై. శాశ్వతంగా రమణాశ్రమానికి తరలి వచ్చేశాడు.

బలరామ్ ఒకమారు రమణుడి కళ్ళల్లోకి చూచాడు; ఆయన హృదయ శాంతిని, ఆ నేత్రాల్లో దర్శించాడు. ఆయన చుట్టూ నెలకొని వుండే ఆ ప్రశాంతతను అనుభవించాడు. బలరామ్ ఆనందసాగరంలో మునిగిపోయాడు. 'ఇతడే సర్వేశ్వరుడు. ఇతడే దక్షిణామూర్తి, తస్మైత్ గురవే నమః' అనుకుంటూ శాశ్వతంగా రమణాశ్రమానికి అంకితమై పోయాడు.

శ్రీ రమణుల వారిని గురించి ఏమి వ్రాసినా, ఏమి చెప్పినా, ద్విభాషా పండితుడైన శ్రీ బలరామరెడ్డి స్థాయిలోనే అది ప్రకటితమవుతుంది. భగవాన్ ఒకమారు పాలకొట్టు ప్రాంతానికి నడిచి వెళ్తుండగా గై హేగ్ అనే అమెరికన్ ఇంజనీర్ భగవాన్ నడిచే బాటలో నుంచోనున్నాడు. రమణుణ్ణి ఏదో అడగాలని అక్కడ కాపు వేసినట్లున్నది అంటాడు శ్రీ బలరామ్. 'నేను శ్రీవారి వెనకాలే నడుస్తున్నాను. కానీ నేను వారిని సమీపించేలోగానే, హేగ్ ఆయన్ని, 'ఆత్మ సాక్షాత్కారం పొందిన పిదప, నేను మరొకరికి సహాయపడగల నంటారా?' అని ఇంగ్లీషులో ప్రశ్నిస్తున్నాడు.

ఆనాడే కాదు, ఈనాడు కూడా చాలా మంది మేధావులకు, మేధావుల మనుకునే వారికి, ఈ అనుమానం కలుగుతూనే ఉంటుంది. ఆత్మసాక్షాత్కరమనేది ఏదో వ్యక్తిగతమైన 'ప్రైవేట్' సంతృప్తికై చేసే ప్రయత్నమనీ, అది సాధించిన వాడు ఈ లోకాన్ని చూచీ చూడనట్లు బ్రతుకుతాడనీ, ఎవరి కష్టమూ అతడి మనసుకు అంటదనీ, అతి ఉదాసీనంగా, దాదాపు నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తూ వేదాంత సరళిలో ఏవో పలుకులు మాత్రం పలుకుతూ వుంటాడని ఒక అభిప్రాయం ఏర్పరచుకుంటారు. ఆత్మసాక్షాత్కార మందుకున్నవాడు

# నింగీ నేల ఒకటైన వేళ

'నాకు ఏ విధమైన ధ్యానం ఉపయోగపడుతుంది? అని ఎవరో అరుణాచల రమణుణ్ణి అడిగినప్పుడు, 'ఏ రకమైన వస్తువును గానీ, వ్యక్తిని గానీ దృష్టిలో ఉంచుకొని చేసే ధ్యానం, నీకుపయోగపడేది కాదు. ధ్యానించే మనిషీ ధ్యానించబడే వస్తువూ, ఒకటేననేది గ్రహించాలి. కంటికి కనిపించే వస్తువైనా, కనుపించని ఒక రూపమైనా, దానిని గురించి ధ్యానించావంటే, 'రెండూ ఒకటే'నన్న విషయానికి విఘాతం కలిగిస్తున్నా వన్నమాట; లేని ద్వంద్వాన్ని సృష్టించావన్నమాట.

నీవు వాస్తవంగా ఎవరివో, ఏమిటో, అచ్చం దాని మీదనే నీ ధ్యానం నిలుపు. ఈ కనిపించే శరీరం నువ్వు కాదని గుర్తించు. నీ మేధస్సునీవు కాదని, నీ భావోద్వేగం నీవు కాదని స్వయంగా తెలుసుకో. ఇది తెలుసుకొని, ఈ శరీరమూ, ఈ భావోద్వేగమూ, ఈ మేధ, మూడూ అణగారిన తర్వాత నువ్వెవరో నీకు స్ఫురిస్తుంది.'

'ఏమని స్ఫురిస్తుంది?' అని అడిగాడు అతడు.

'నీవే కనుగొంటావ్. ఒక్కొక్క వ్యక్తి, అతడేమి కనుగొంటాడనేది నే చెప్పగలిగి లేను. దానంతట అదే నీకు తెలియజేస్తుంది. అటు తర్వాత దానిని వదలకుండా పట్టుకో.

'కానీ ఈ మనసును నెమ్మది పరచడానికి ప్రయత్నించేసరికి, నేను నిద్రించే ప్రమాదమున్నది' అని వాదన.

'గాఢ నిద్రలోకి వెళ్ళినప్పుడు ఏర్పడే స్థితిని మేల్కొని వుండగానే అందుకో. ఆ స్థితిలో గమనిస్తూ వుండు. గాఢ నిద్రాస్థితిని అవ్యక్తంగా నిద్రాణమై వున్నప్పుడు కాకుండా, వ్యక్తమైన మేల్కొన్న స్థితిలోనే సాధించు. అది గనక జరిగితే, అవ్యక్త స్థితిలోనూ, వ్యక్త స్థితిలోనూ, చేతన ఒక్కటే అవుతుంది' అని విడమర్చి ఎంతో ఓపికగా నేర్పాడు రమణుడు.

గోరుముద్దలు చేసి పిల్లవాణ్ణి ఎలాగోలా తినిపిద్దామని, ఆ విధంగా పిల్లవాడు పుష్టి, తుష్టి నొందుతాడని తల్లి ఎంత ఆరాటపడినా, పిల్లవాడు ముఖం పక్కకు తిప్పేసుకుంటే తల్లి మాత్రం ఏమి చేస్తుంది? శ్రీరమణులు చెప్పింది ఆచరించి ఆత్మలాభం పొందాలనే

తీవ్ర వాంఛ వుండాలి కదా? ఏదో ఊసుబోక, దేవుడి గుడికి వెళ్ళినట్లు, ఆశ్రమానికి వచ్చి శ్రీరమణుల్ని దర్శించుకొని, ఏవో రెండు ప్రశ్నలు అడిగామంటే అడిగామన్నట్లు ఏదో వాగి, వెళ్ళిపోయే వారికి ఆయన సలహా ఏమి ఉపయోగపడుతుంది? నిజానికి ఆ మహర్షి మహోపదేశాన్ని అనుసరించదలచుకుంటే, అది అమిత సరళంగా సులభంగా ఉంటుంది. కాని మనిషి అహానికి, సులభంగా సరళంగా వుండే బోధ రుచించదు. ఉచితంగా లభిస్తే లక్ష్యముండదు. తాను కుస్తీ పట్టటానికి అవసరమున్న విధానమే సంతృప్తి నిస్తుంది. ఖరీదు రూపంలో కాకపోయినా, అతను వెచ్చించాల్సిన శక్తి రూపంలోనైనా అతి క్లిష్టంగానూ, కష్టంగానూ ఉండే విధానమైతే, 'దీనిని సాధించాలి' అని 'అహం' పూనుకుంటుంది, అప్పుడే దానికి సంతృప్తి కలుగుతుంది.

ఏ వస్తువుపైన గానీ ఏ రూపం మీద గానీ ధ్యానించడం సరియైన పని కాదని రమణుడు హెచ్చరించినప్పుడు, కేవలం దేవుళ్ళుగా భావించబడే వారి రూపాలని గురించి కాక, ఆఖరికి తన రూపాన్ని కూడా ఎన్నుకోవద్దని చెప్పేవాడు. ఎవరో ఒక భక్తురాలు రమణుడితో, 'ఈ మధ్య తెల్లవారు ఝామునే లేచి కూచొని ధ్యానిస్తున్నాను. ఆ వేళల్లో మీ రూపం నాకు తరచూ దర్శనమిస్తుంటుంది' అని, ఆయనకు వీనుల విందుగా వుంటుందనే ఉద్దేశంతో ఆవిడ చెప్తే, ఆయన ఆవిణ్ణి ఓదారుస్తూ, 'చేస్తూ వుండమ్మా, తర్వాత తర్వాత నా రూపం కూడా దానంతట అదే మాయమవుంతుంది' అని భరోసా ఇచ్చి పంపాడు.

మనిషి మీద కరుణ ఉన్న నిజమైన గురువు, భక్తుని మదిలో తన రూపు నిలవరాదనే ఆశిస్తుంటాడు. 'నీవు నడిచే మార్గంలో – అనగా ధ్యానించే వేళలో – బుద్ధుడెదురైనా తెగటార్చు' అని జెన్ సాధకులు చెప్పే మాటల్లోని అంతరార్థమిదే. కాకపోతే జెన్ సాధకులు తాము వీరులమని భావిస్తుంటారు కాబట్టి కరవాలాలు, సంహారాల ప్రస్తావన ఉంటుంది. ఈ రమణుడు ఏది చెప్పినా సాధవుగా చెప్పేవాడు కాబట్టి, అదే మాటను మరో విధంగా మృదువుగా సెలవిచ్చాడు. అంతే తేడా.

ధ్యానమనేది ఏ వ్యక్తి రూపంపైనా వస్తువుపైనా ఉండరాదనేది నిర్వివాదాంశం. కానీ మన వంటి సామాన్యులకు ఇలా చెప్తే, అసలు ధ్యానానికే ఉపక్రమించక, ఇదేదో అగమ్యగోచరంగా ఉంది అని, దాని జోలికే పోకపోవచ్చు. అందుకని ఇక్కడ మన దేశంలోనే కాక పశ్చిమ దేశాల్లో కూడా, పలు రకాల 'ఇష్టమూర్తి' పై ధ్యానాలు అవలంబిస్తున్నారు. ఒక్కొక్క బృందాన్ని ఒక్కో మార్గదర్శకుడు 'గైడెడ్ మెడిటేషన్' అని చేయిస్తుంటాడు.

# ఈ ఒంటరితనం ఇలా తీరేది కాదు

**జీ**వితంలో ప్రతిరోజూ చేసిందే చేసి, అనుభవించిందే అనుభవించి, 'వెరైటీ' కోసమని మరేదో ప్రయత్నించి చూచి, ఎందులోనూ ఏ 'కొత్తదనమూ' కనిపించక విసిగి వేసారి పోవడం తరచూ సంభవిస్తుంటుంది. పాశ్చాత్యుల్లో ఎందరో మేధావులు, తమ అద్భుత మేధా సంపదతో ఎన్నో విషయాలు కూలంకషంగా చర్చించి, గ్రంథాలు రచించిన వారు, ఏదో ఒకనాడు అకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకొని మరణించడం చూస్తుంటే, 'జీవితంలో కొత్తదనమంటూ ఏదీ లేదు. అంతా అనుభవించిందే, ఈ జీవితానికి ఇంతకన్నా అర్థం లేదు. అని అనుకున్నందువల్లేనే ననిపిస్తుంది.

'అసలు పొద్దున్నే పడక మీది నుండి లేచి చేసేదేమున్నది?' అని అనుకునే వారెందరో! పొట్టకూటికై లేవక తప్పని వారు ఒక విధంగా అదృష్టవంతులు. ఆకలి ఊరుకోదు; మనిషిని లేపుతుంది, బయటికి పంపిస్తుంది, రెక్కల కష్టం చేయిస్తుంది. తిండికై వెతుక్కోవలసిన అవసరం లేనివాడు పక్కమీది నుండి ఎందుక లేవాలి? అనే ప్రశ్నవేసుకుంటే, సమాధానం కనిపించదు.

తల్లి తన కొడుకు గదిలోకి వెళ్ళింది. 'స్కూలుకు వెళ్ళాల్సిన టైమైంది కుమార్' అన్నది.

దుప్పటి ముసుగును తల మీదికి మరి కాస్త లాక్కున్నాడు, కుమార్. 'నాకు స్కూలుకు వెళ్ళాలని లేదు.'

'వెళ్ళక తప్పదు' అన్నది తల్లి.

'నాకు వెళ్ళాలని లేదంటూ వుంటే? నేనంటే ఆ టీచర్లకిష్టం లేదు. ఇక పిల్లలందరూ నన్ను వెక్కిరించేవాళ్ళే.

తల్లి, కుమార్ కప్పుకోనున్న దుప్పటిని లాగేసింది. 'కుమార్, ఇది నీ ఇష్టం మీద ఆధారపడిన విషయం కాదు, నువ్వు స్కూలుకు వెళ్ళక తప్పదు.

'ఎందుకు వెళ్ళాలిట? ఎందుకు వెళ్ళాలో నువ్వు చెప్పు, చూద్దాం' అన్నాడు కుమార్.

'కుమార్, నువ్వు నలభై ఐదేళ్ళ వాడివి; స్కూలు హెడ్‌మాస్టర్‌వి'.

ఇదీ, మన పరిస్థితి అంటాడు మార్క్‌గాఫ్‌నీ, అసలు నిద్ర లేవాలనే ఉండదు. ఎంతకాలంగానో, ఈ నిద్ర! కుమార్ తల్లి లాగానే మనల్ని మేల్కొల్పడానికి, ఎవరో కొందరు వైతాళికులు భూమి మీదికి వస్తూనే ఉన్నారు. కానీ మన కుంభకర్ణ నిద్ర నుండి మనం అంత త్వరగా లేస్తామా? చెవుల వద్ద బాకాలు పెట్టి ఊదినా లేచే అవకాశం లేదు.

'లేస్తే ఏం పెడతావ్?' అని అడిగే పిల్లలుంటారు. 'ఇడ్లీ' అని సమాధానం. 'రోజూ ఇడ్లీయేగా? లేవను' అంటూ మళ్ళీ పడుకుంటాడు. ఏది చెప్పినా అంతకుమునుపు అది తినే ఉంటాడు. విసుగెత్తిపోయింది. ఏ సుఖానుభూతీ ఆకర్షించడంలేదు. క్రికెట్ ఆటకై లేచేవారుంటారు. కానీ అదీ 'బోర్' కొట్టే కాలమొస్తుంది. ప్రతిదీ, ప్రతి ఒక్కటీ, విసుగు జనింపజేస్తుంది. ఆసలీ జీవితమే ఒక పెద్ద 'బోర్'.

'మేలుకో! కళ్ళు తెరువు' అని బోధించేవారిని కూడా ఇలా ప్రశ్నించాలనిపిస్తుంది. 'ఇంద్రియ సుఖాలన్నిటికీ ఒక్కొక్క వయస్సులో మేల్కొంటూనే వచ్చాను. అనుభవించాల్సినవన్నీ అనుభవించాను. వాటిల్లో నాకిప్పుడేమీ సుఖం కనిపించడంలేదు. ఇప్పడిక దేని యెడల మేల్కొనాలి?

వైతాళికులు, 'పోనీ, ఇవన్నీ అనుభవించావు. సంతృప్తి కలిగిందా? అది చెప్పు' అని అంటారు.

'లేదు – జీవితంలో ఏమి చేసినా, ఖ్యాతి గడించినా, ధనం పోగేసినా సంతృప్తి దక్కదని తేల్చుకున్నాను. జీవితం స్వభావమే అటువంటిది. ఏదో తెలియని అసంతృప్తి; ఏది కొఱవడుతున్నదో కూడా అంతుబట్టడం లేదు. నాకేది కావాలో నాకు తెలియదు, కానీ అసంతృప్తి మాత్రం ఉంటూనే ఉంది.

'ఒంటరితనమా?'

'అవును. ఒంటరితనం వదిలించుకోవడానికి చేయని ప్రయత్నం లేదు. స్నేహం, సాంగత్యం, ప్రేమ, శృంగారం అన్నీ ప్రయత్నించి చూచాను. వీరితో కాదని, వారితో, వారితో కాదని మరొకరితో ఎన్నెన్నో విధాల ప్రయత్నంచేసి చూశాను. ఏదీ సంతృప్తి నివ్వలేదు. ఇక ఈ ఒంటరితనం కూడా వదిలేది కాదని తీర్మానించుకున్నాను.

'ఒంటరితనాన్నుండి తప్పించుకోడానికి అనేక సాంగత్యాలు చేసి చూశావన్నమాట నిజమే. తొలగినట్లే తొలగుతుంది. కాసేపు నిన్ను నీవు మరచిపోగలవు; అందువల్ల అదే మళ్ళీ మళ్ళీ కోరుకుంటావ్. కానీ నిన్ను నీవు ఎక్కువసేపు మరిచిపోలేవు! పదిమంది

# వెలుగులు విరజిమ్మిన కొవ్వొత్తి - ఎడ్గర్ కేయిన్



*ఎడ్గర్ కేయిన్*
*జననం : 1877*
*మరణం : 1945*

అమెరికా దేశపు కెంటకీలో 1877వ సంవత్సరాన, నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు జన్మించిన ఎడ్గర్ కేయిన్, క్రైస్తవమత వాతావరణంలో పెరిగాడు. అతడి తొమ్మిదేళ్ళ బాల్యం వరకూ, అతడు తప్ప మరెవ్వరూ చూడలేని చిన్నచిన్న దేవతా మూర్తులు వనాల నుండి వచ్చి అతడితో ఆడుకునేవి అని తర్వాత ఎప్పుడో చెప్పుకున్నాడు.

'మేము పుష్పాల్లోనూ, సంగీతంలోనూ జీవిస్తుంటాం' అని ఓ చిన్ని దేవత ఒకసారి అతడి చెవిలో చెప్పింది. ఎడ్గర్ హృదయంలో ఏ విధమైన ప్రేరణ కలిగిందో కానీ, పదేళ్ళ వయస్సప్పుడు, ఏటా బైబిల్ గ్రంథాన్ని ఈ చివరి నుండి ఆ చివరి వరకూ చదివి తీరుతాను అని ప్రతినబూనాడు. అటు తర్వాతి మూడేళ్ళల్లో, బైబిల్‌ను ఆ విధంగా పదమూడుసార్లు ఈ కొన నుండి ఆ కొనదాకా చదివాడు. ఒకరోజున వనంలో, ఒక రహస్య స్థలంలో కూచొని బైబిల్‌ను పఠిస్తుండగా, ఎవరో వచ్చి తన ముందు నుంచున్నట్లు అతడి కనిపించింది. తల ఎత్తిచూస్తే, ఎవరో సౌందర్యవతి. ఆమె వీపు భాగాన ఏవో రెక్కలున్నట్లు కన్పట్టింది. సుమధురమైన కంఠస్వరంతో, 'నీ ప్రార్థనలు అక్కడికి వినిపించినై. నీ కోరిక అధికంగా దేని యెడల ప్రవర్తిల్లుతున్నదో చెప్పు, నీకది ఇస్తాను' అన్నది. ఎడ్గర్ కాస్త తటపటాయించి, చివరకు ధైర్యం తెచ్చుకుని, 'నాకు అన్నిటికన్నా ఇష్టమైనది తోటి వారికి సహాయపడటం; ముఖ్యంగా పిల్లలు జబ్బునపడ్డప్పుడు, అది చూసి ఓర్వలేక, వారికి వ్యాధి త్వరగా నయమవాలనపిస్తుంటుంది' అన్నాడు ఎడ్గర్. జాలిగుండె కలిగిన ఆ కుర్రవాని హృదయాన ఎలాంటి కోరిక రూపుదిద్దుకున్నదో గమనార్హం; అతడి అమాయక నేత్రాలకు దేవతలు కనిపించారంటేనే, మాట్లాడేవారంటేనూ, ఆశ్చర్యపడదగింది ఏమీ లేదు.

ఆ దేవత ఎంత హఠాత్తుగా రంగప్రవేశం చేసిందో, అంత వేగంగానూ అదృశ్యమై పోయింది. కానీ విచిత్రంగా మర్నాడంతా ఎడ్‌గర్ మనస్సు, మెదడు, చాలా మందకొడిగా అయిపోయినై. చిన్న వయసులో మందమతితనం అనేది అనేక మంది గొప్పవారిలో కనిపిస్తుంది. సైంటిస్టుల్లో ఐన్‌స్టీన్ 'ఎందుకూ పనికిరానివాడు, అమిత మొద్దు' అని స్కూలు మేష్టారు తేల్చాడు; సుమారు తొమ్మిదేళ్ళ వరకూ సరిగా మాట్లాడగలిగి కూడా లేడు. మహారచయితల్లో సర్ వాల్టర్ స్కాట్‌ను అలాగే అంచనా వేశారు. మహా తత్త్వవేత్తల్లో జిడ్డు కృష్ణమూర్తి బాలుడుగా ఉన్నప్పుడు, 'ఈ మందమతి అసలు ఎందుకైనా ఉపయోగ పడతాడా' అనే అనుమానం తండ్రితో సహా అనేకమంది వ్యక్తం చేశారు.

ఎడ్‌గర్ యొక్క మందకొడితనాన్ని, అతడి స్కూల్ టీచర్, పిల్లవాడి తండ్రికి తెలియజేశాడు. అమిత నిక్కచ్చిగా వ్యవహరించే తండ్రి ఎడ్‌గర్‌ను పిలిచి, అతడి పాఠ్య ఉస్తకాల నుండి అనేక ప్రశ్నలడిగాడు. పిల్లవాడు ఆ రాత్రి సమాధానాలు చెప్పలేకపోయే సరికి 'వీడొక బుద్ధిహీనుడు' అనుకుంటూ గట్టిగా కొట్టాడు. ఎడ్‌గర్ ఆ దెబ్బలకు నేల కొరిగాడు. ఆ నొప్పిలో, బాధలో నేలమీద పడిపోతున్నప్పుడు, అతడికా దేవతా మూర్తి కంఠస్వరం మళ్ళీ వినిపించింది.; 'కాసేపు నిద్రించావంటే నీకు మేము తోడ్పడగలం' అన్నది ఆ దేవత.

నిజమైన దైవ స్పృహతో, నిష్కల్మష హృదయంతో జీవించే వారికి, ఎలాంటి కష్టం సంభవించినా, 'కష్టము, నష్టము' అనుకున్న దానిని కూడా దేవతా మూర్తులు లోకానికి మేలుచేయడానికే వినియోగించుకుంటై అని మనకర్థమవుతుంది. ప్రముఖుల్లో శ్రీ అరుణాచల రమణుల వారినీ, శ్రీ జిడ్డు కృష్ణమూర్తిగారినీ ఇందుకు దృష్టాంతాలుగా పేర్కొనవచ్చు.

తనని కాసేపు నిద్రించనివ్వమని ఎడ్‌గర్ తండ్రిని వేడుకున్నాడు; నిద్ర లేచిన తర్వాత తండ్రి అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్తానన్నాడు. తండ్రి అలాగేనంటూ అక్కడి నుండి లేచి వంటగదిలోకి వెళ్ళినప్పుడు, పాఠ్య పుస్తకాలన్నీ తలక్రింద పెట్టుకొని, తాను కూచొని వున్న విశాలమైన ఆ కుర్చీమీదనే ముడుచుకుని పడుకొని ప్రశాంతంగా నిద్రించాడు, ఎడ్‌గర్. కాసేపటికి తండ్రి తిరిగివచ్చి, ఎడ్‌గర్‌ను లేపి పరీక్ష చేయగా, పాఠ్యపుస్తకాల్లో అప్పటికి పూర్తయిన పాఠాల్లోనే కాక, ఏ మాత్రం ఎఱుగని పాఠాల నుండి 'ఎడ్‌గర్ సమాధానాలివ్వడం చూచి తండ్రి ఆశ్చర్యచకితుడైనాడు. అటు తర్వాత, ఎడ్‌గర్ పాఠ్య పుస్తకాల్ని ఎప్పుడూ తల క్రింద పెట్టుకొని నిద్రించేవాడు; మర్నాడు ఉదయానికి

# పరలోకవాసులు



జేమ్స్ వాన్ ప్రాగ్

జ్యోతిషశాస్త్రం సైంటిఫిక్ అవునా కాదా, విశ్వసించదగినదేనా, అనే చర్చ సాగుతూనే ఉన్నది. ఇప్పుడు ఇక్కడ ప్రస్తావించదలచుకున్న విషయం కూడా ఒక విధంగా వివాదాస్పదమైనదే ననవచ్చు – అయినప్పటికీ మన లోకానికీ మరో లోకానికీ మధ్య వారధిగా వ్యవహరిస్తూ ఈ భూలోకం నుండి తరలి వెళ్ళిపోయిన సమీప సంబంధీకులు ఎలా ఉంటున్నారో, ఏమనుకుంటున్నారో తెలియజేసే నేర్పు, సామర్థ్యం వున్నవారిని గురించి చెప్పదలుచుకున్నాను. వీరిలోని ఈ శక్తి వరప్రసాదమని అనవచ్చు. అయితే ఈ రకమైన శక్తి క్షీణించకుండా నిలబెట్టుకోడానికి వారు తమ జీవితాలను ప్రేమతో, ఆదరంతో, సకల జనుల క్షేమానుకూలంగా మలచుకోవడం కర్తవ్యమవుతుంది. ఈ గుణాలు లోపిస్తేనూ, వ్యాపార దృష్టీ స్వార్థమూ ప్రబలితేనూ, తాను పతనమవడమే కాక, అసలీ విద్యకే చెడ్డపేరు తెస్తారు.

ఈ ప్రక్రియ వల్ల వీరు సాధించేదేమంటే, భూలోకం నుండి తరలిపోయిన వారి యోగక్షేమాల గురించి ఇక్కడి వారి సంబంధీకులు, అధికంగా చింతిస్తూ వుంటేనూ, 'ఫలానా' వారిక్కడ బ్రతికున్న రోజుల్లో వారి యెడల సరిగా ప్రవర్తించామో లేదోననే 'అపరాధ భావంతో' బాధపడుతూ వుంటేనూ, తాము అందించే సమాచారంతో, ఆ 'నేరభారాన్ని' వదిలించుకొనే స్వేచ్ఛను కల్పిస్తారు. లేదా తమ ప్రవర్తనలో ఇతర్లకు ఏదైనా కష్టం కలిగించే స్వభావముంటే, ఇప్పటికైనా మించిపోయింది లేదు కాబట్టి, ఆ గుణాన్ని మార్చుకొని తోటి జీవులను బాధపెట్టకుండా ప్రవర్తించడం నేర్చుకొని, తామూ వారూ సుఖంగా వుంటానికి ఓ అవకాశం కలిగిస్తారు.

ఇలా ఇరులోకాలకీ మధ్య వంతెనగా వ్యవహరించే వారిని ఆంగ్లంలో 'మీడియమ్'లు అంటారు. అలాంటి వారిలో ఒక ప్రముఖ వ్యక్తి, అమెరికాలో నివసిస్తున్న జేమ్స్ వాన్ ప్రాగ్ (James Van Pragh), అతడు రాసిన పుస్తకం 'స్వర్గంతో సంభాషణ' (Talking to Heaven) నుండి ఈ వృత్తాంతం ఇక్కడ ఉదహరిస్తున్నాను.

ప్రాగ్: 'తమ కుమారుణ్ణి కోల్పోయిన ఓ దంపతుల గాథ ఇది. అతడి యౌవన దశలోనే జరిగిన ఆ హఠాన్మరణం వారిని హతాశులను చేసింది. అలాంటిది ఎందుకు జరిగిందో ఎలా జరిగిందో తెలియక వారు అంతులేని క్షోభకు గురయ్యారు. ఆ సంఘటన గురించి సవివరంగా నా ద్వారా తన తల్లిదండ్రులకు సమాచారం అందించగలిగినందుకు, మరణించిన ఆ యువకుని ఆత్మ నాకు తన కృతజ్ఞతను తెలియజేసింది; అలా తెలియజేసిన వివరాల ధర్మమా అని అతడి జననీ జనకులకు మనశ్శాంతి కలగడమే కాక, వారికలాంటి తృప్తి లభించిన కారణంగా ఆ యువకుడి ఆత్మ శాంతించిందని నాకు అర్థమయింది.

ఎవరో కొందరు మిత్రులు నా సంగతి ఆ దంపతులకు చెప్పినందువల్ల భర్త ఏలెన్ భార్య శాండ్రా నన్నొక రోజున వచ్చి కలుసుకున్నారు. నేను ఇక్కడో సంగతి చెప్పుకోవాలి. ఈ 'స్పిరిట్యులిజమ్' – అంటే పరలోకంలోని ప్రేతాత్మలతో సంభాషించే ప్రక్రియ – అనే వింత వ్యవహారం మీద ఆ దంపతుల కంత విశ్వాసం లేదనేది మొదటి సంగతి; రెండవది, ఎవరో ఏదో సిఫార్సు చేయగానే, తామిట్లా పడి నా వద్దకు రావడం సబబేనా అన్నట్లు కనిపించారు ఇద్దరూను.

ఈ మరణించిన వారి ఆత్మలతో ఎలా సంభాషిస్తుంటాను అనేది వారికి ముందర వివరించి, ఇటువంటి సంభాషణల ద్వారా తమకు ఏమి లభించగలదు, ఏమి లభించదు, అనే విషయం తెలియజేశాను. అంటే ఆ ఆత్మలు చెప్పే విషయాలు, సజీవులైన వారి బంధువుల మనసులకు కొంత ఊరట, ధైర్యం, కష్టసహిష్ణుత మొదలైన లివ్వడానికీ, ఏ రంగంలో గానీ ప్రమాదానికి లోను గాకుండా, భూలోక యాత్ర సలపడానికి ఉపకరించేవే గానీ, మనుషుల దురాశ, వ్యామోహం, ఆకాంక్షలు మొదలైన వాటికి దోహదపడే సమాచారం ఇవ్వజూడరు. అలాగే మన ప్రస్తుత మనస్తత్వం ద్వారా మనమీ భూమిపై చేసే తప్పుల్ని మనమే కనుగొని ఆ మనస్తత్వం నుండి విడివడాల్సిందే. మనం నేర్వదగిన గుణపాఠాలన్నీ మనమే స్వయంగా నేర్వాలి. దైవ విముఖత్వాన్ని విడనాడి దైవాన్ని స్వేచ్ఛగా వరించవలసింది మనమే. ఈ నిర్ణయం మనంతట మనమే చేసుకోవలసిందే కానీ, ఆ లోకంలోని వారు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Yenadaina+Pasivade**

* * *